

ఝరాసంగం : కుటుంబ సమేతంగా ఓటు వేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



నాగల్‌గిద్ద/మనూర్: మనూర్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు ఐడీ కార్డులు, ఓటరు స్లిప్పులతో క్యూలో ఓటర్లు



పటాన్‌చెరు: ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, తదితరులు



మునిపల్లి: మక్తక్యాసారంలో ఓటు వేసేందుకు వచ్చిన 99 ఏండ్ల వృద్ధురాలు

# ఉదయం హుషారుగా మధ్యాహ్నం మందకొడిగా..

**జహీరాబాద్, మెదక్ ఎంపీ స్థానాల్లో ఓటేసేందుకు పోటెత్తిన ఓటర్లు**

**జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు**

*జహీరాబాద్, మెదక్ ఎంపీ స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఉదయం ఓటేసేందుకు ప్రజలు పోలింగ్ బూత్‌లకు భారీగా చేరుకున్నారు. మధ్యాహ్నం తర్వాత పోలింగ్ మందకొడిగా సాగింది. ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు ఓటింగ్ సరళిని పరిశీలించారు. హత్నూరలో రెండుచోట్ల ఈవీఎంలు మొరాయించాయి. దివ్యాంగులు, వృద్ధుల కోసం ఎన్నికల అధికారులు ప్రత్యేక వాహన సదుపాయాన్ని కల్పించారు. సమయానికి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్లకు సాయంత్రం 6గంటల తర్వాత కూడా ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.* - నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మే 13




సంగారెడ్డి: ఓటు వేసిన ఎస్పీ రూపేశ్ దంపతులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



కల్హేర్: ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు




సంగారెడ్డి: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్



కోహీర్: ఓటేసిన డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు



చౌటకూర్: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి



వట్‌పల్లి: పోతులబోగుడలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



హత్నూర: దౌల్తాబాద్‌లో ఎన్నికల సరళిని పరిశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



సిర్గాపూర్: వంగ్దల్‌లో ఓటు వేయించేందుకు వృద్ధురాలిని ఎత్తుకొస్తున్న సహాయకులు



మునిపల్లి: ఖమ్మంపల్లిలో ఓటు వేసిన జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్



న్యాల్‌కల్: హుస్సేల్లిలో వృద్ధురాలిని తీసుకువస్తున్న సిబ్బంది



రాయికోడ్‌లో పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, చంటి క్రాంతికిరణ్



కంగ్టి: ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్



గుమ్మడిదలలో ఓటు వేసినట్లు సిరా గుర్తు చూపిస్తున్న పలు పార్టీల నాయకులు

## ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది



ఓటు వేసిన అనంతరం మాట్లాడుతున్న మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

**బీఆర్‌ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి**

రామచంద్రాపురం, మే 13: ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవడం సంతోషంగా ఉందని మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు. తెల్లాపూర్‌లో ఓటు వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. భారత రాజ్యాంగం ద్వారా మనకు గొప్ప అవకాశం ఓటు రూపంలో లభించిందన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచంలోనే మంచి గణత సాధించిందన్నారు. డాక్టర్ బీఆర్‌ఎస్ అంబేద్కర్ మనకు కల్పించిన ఓటు హక్కుతో సరైన అభ్యర్థిని ఎన్నుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఓటు వేయడం మనందరి బాధ్యత అని చెప్పారు. దేశ, రాష్ట్ర భవిష్యత్ నిర్ణయించేందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. బీఆర్‌ఎస్ నాయకుడు సోమిరెడ్డి ఉన్నారు.

## కాంగ్రెస్‌పై వ్యతిరేకత మొదలైంది

**మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్**



అందోల్, మే 13: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కోసం ఎంతో కష్టపడి పనిచేశారని పేర్కొన్నారు. గ్రామగ్రామాన బీఆర్‌ఎస్ ప్రచారానికి బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి వెన్నంటి ఉన్న కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## కార్యకర్తల కృషి ఎనలేనిది


**జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు**




కోహీర్, మే 13: జహీరాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన గాలి అనిల్‌కుమార్ వెంట నడిచిన కార్యకర్తలు, నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు, శ్రేయోభిలాషులు, కారు గుర్తుకు ఓటు వేసిన ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సోమవారం ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నాటి నుంచి తన వెంట ఉంటూ ప్రచారంలో మునిగితేలిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## కేతకీలో గాలి అనిల్ కుమార్ పూజలు

ఝరాసంగం, మే 13: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర ఆలయానికి బీఆర్‌ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి పార్వతీ సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తన సొంత గ్రామం మాడ్గిలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి వెళ్లారు. వారిని స్థానిక నాయకులు పూలమాల శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



అనిల్‌కుమార్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు, చిత్రంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు



అందోల్: జోగిపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి దామోదరరాజనర్సింహ



సంగారెడ్డిలో ఓటేసిన కలెక్టర్ వల్లూరి క్రాంతి



నారాయణఖేడ్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్ శెట్కార్



నారాయణఖేడ్: క్యూలో ఓటర్లు



పటాన్‌చెరు: చిట్కుల్‌లో ఓటేసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

## బీజేపీ కార్యకర్తపై కాంగ్రెస్ నేత దాడి

**నారాయణఖేడ్‌లో స్వల్ప ఉద్రిక్తత**

నారాయణఖేడ్, మే 13: సోమవారం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకుడు బీజేపీ కార్యకర్తపై దాడికి పాల్పడడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన బీజేపీ కార్యకర్త ధుధన్‌కర్ సంతోష్ ఓటు వేసి వస్తుండగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్ శెట్కార్ సోదరుడు నగేశ్ శెట్కార్, సంతోష్‌ను దుర్భాషలాడుతూ చేయి చేసుకొని కాలితో తన్నడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి అక్కడున్నవారిని చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం సంతోష్ నగేశ్ శెట్కార్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించి సమాచారమందుకున్న ఎస్పీ రూపేశ్ హుటాహుటిన నారాయణఖేడ్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

## బీఆర్‌ఎస్ ఎంపీటీసీపై కాంగ్రెస్ నేతల దాడి

వట్‌పల్లి, మే 13: బీఆర్‌ఎస్ ఎంపీటీసీపై కాంగ్రెస్ నాయకులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి దాడి చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఎంపీటీసీ సంగన్న గ్రామస్తులకు ఓటరు స్లిప్పులు అందజేస్తున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు ఎంపీటీపై దాడి చేసినట్లు తెలిపారు. దాడి చేయడమే కాకుండా కొద్దిదూరం వెంబడించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కాంగ్రెస్ నేతలపై తగిన చర్యాలు తీసుకోవాలని ఎంపీటీసీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



దాడిలో గాయపడ్డ ఎంపీటీసీ సంగన్న

## కాంగ్రెస్‌ది రౌడీ రాజకీయం

- అధికారంలో ఉన్నామనే అహంతోనే ఎంపీటీసీపై దాడి
- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



మాట్లాడుతున్న చంటి క్రాంతి కిరణ్

వట్‌పల్లి, మే 13: కాంగ్రెస్ అధికారంలో ఉందనే అహంకారంతోనే బీఆర్‌ఎస్ ఎంపీటీసీ సంగన్నపై దాడి చేశారని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకుడు మఠం భిక్షపతి వేర్వేరుగా మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ఎంపీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అధికార అహంతోనే బీఆర్‌ఎస్ నాయకులపై దాడులు చేస్తున్నారన్నారు. ఓటమి భయంతోనే దాడులకు తెగబడుతున్నారన్నారు. ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికల్లో అల్లర్లు సృష్టించడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ నాయకులకు పోలీసులు సహకరించి న్యాయం వైపు ఉండాలని కోరారు. ఎంపీటీసీపై జరిగిన దాడి గురించి నిజానిజాలు తెలుసుకొని సంగన్నకు న్యాయం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో గ్రామాల్లో అల్లర్లు, దాడులు జరుగలేదని చెప్పారు. బీఆర్‌ఎస్ నాయకులపై దాడులు మనుకోవాలని, లేదంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రాహుల్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## తడిసిన ధాన్యం



జిన్నారం, మే 13: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి ఎండబోసిన ధాన్యం తడిసిపోయింది. జిన్నారంలోని మినీ స్టేడియంలో ధాన్యం వర్షానికి తడవడంతో రైతులు ఆగమాగమయ్యారు. సోమవారం ఉదయం తడిసిన ధాన్యం సంచులను వేరు చేశారు. తడిచిన ధాన్యాన్ని సంచుల్లోని గుమ్మరించి ఆరబోశారు. ఎండిన ధాన్యాన్ని ఒకవైపు, తడిచిన ధాన్యం మరోవైపు నేర్పారు.